# కేంద్ర ఉద్యోగాల భర్తీపై ప్రచారాన్ని పెంచండి

## సిబ్బంది, శిక్షణశాఖకు కేంద్రం సూచన

దిల్లీ: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రకటనలను తప్పని సరిగా స్థానిక ఉపాధికల్పన కార్యాలయాలు, ఎంప్లాయ్‌మెంట్ న్యూస్, తదితర సాధనాల ద్వారా ప్రజలకు తెలియజేయాలని కేంద్రం పేర్కొంది. 2017లో వివిధ కేంద్రప్రభుత్వశాఖల్లో దాదాపు రెండు లక్షల ఉద్యోగాలను సృష్టించనున్న నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. యూపీఎస్సీ, ఎస్సెస్సీ పరిధిలో వచ్చే ఉద్యోగాలు తప్ప.. మిగిలిన ఖాళీలన్నింటినీ స్థానిక, కేంద్ర ఉపాధికల్పన కార్యాలయాలు ప్రకటించాలని, దేశమంతటా వీటికి విస్తృత ప్రచారం కల్పించాలని సిబ్బంది, శిక్షణశాఖకు కేంద్రం సూచించింది. ఈ సమాచారాన్ని నేషనల్ కెరీర్ సర్వీస్ పోర్టల్‌లోనూ ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించింది.